వెంకప్ప మేష్టారు

పి. జి. స్వామి

చింతలూరు బోర్డు యెలిమెంటరీ స్కూలు కాంపౌండులో, వుదయం ఆరున్నర గంటలకి, అయిదు మొదలు పదేళ్లవరకూ వయస్సుగల ఆడపిల్లలూ మగపిల్లలూ సుమారు యాభైమంది చేరి ఆటలాడుకుంటున్నారు. ఆ సమయంలో గేటు తెరిచి వెంకప్ప మేస్టారు వొచ్చేరు. పిల్లల ఆటలూ పాటలూ ఆగిపోయేయి. అతడు సన్నగా పొడవుగా వుంటాడు. పూర్వపు ఫేషనులో వెనకను పిలకా, ముందున క్రాపింగు తలాను. రాగానే, 'వొరే! గవిరేసూ, సుబ్బా! వెధవల్లారా! మొక్కలకి గొప్పుతవ్వి, నీళ్లు తోడి పొయ్యడం మానీసి గెంతుతున్నార్రా? మీరు పాడవడవే కాకుండా తక్కిన పిల్లల్ని కూడా పాడుచేస్తున్నారు.' అని కేకేసీసరికి వాళ్లిద్దరూ వొచ్చి, 'దండాలండీ గురూ!' అంటే, 'దండాలు గురూ యేమిట్రా వెధవా! నమస్తే మేసారూ, లేకపోతే సైహింద్ మేస్టారూ, అనాలి వొరే! ప్రెయరు చేసేర్రా?' అని అడిగేడు. 'అన్నీ అయేయి మేస్టారూ,' అని గవిరేసంటే, 'లేదండీ గురూ! వొచ్చిన కాణ్ణుంచీ మీమీద పాటలూ ఆటలూనం అని సుబ్బడీడన్నాడు. 'గురూ-ఆ-లేదు-మేస్టారూ! ఆ డన్నీ అబద్ధాలేనండీ వొరే సుబ్బా! మరైతే స్కూలు బైటి కెళ్లింతరవాత,' అని గవిరేసు సుబ్బడిని భయపెట్టేడు. 'వొరే, దెబ్బలాడితే యెవికలు విరగ్గొడతాను. మీరువెళ్ళి ఫీల్డువర్కు చూడండి. లక్ష్మీ! ఆడపిల్లలందరూ క్లాసులు క్లీనుచేసి యెవళ్ల క్లాసుల్లో వాళ్లు నిశ్శబ్దంగా కూచోండి,' అని మేస్టారు చెప్పగానే మగపిల్లలందరూ బొరిగెలు పట్టుకుని వెళ్ళేరు, ఆడపిల్లలు గదులు తుడుస్తున్నారు. అప్పటికి సూర్యం మేస్టారు వొచ్చి వెంకప్పదగ్గర వొక చుట్ట పుచ్చుకున్నాడు. ఇద్దరూ చుట్టలు ముట్టించి కాల్చుకుంటూ వరాండాలో వొమూలని కూచున్నారు వెంకప్పకేదో జ్ఞాపకం వొచ్చి గవిరేసునీ మరి ముగ్గురు కుర్రాళ్ళనీ పిలిచి గోనెసంచులు పట్టుకెళ్ళి పచ్చగడ్డి తవ్వి వొక గోనెడు తనింట్లోనూ, మరోటి హెడ్మాస్టరుగారింట్లోనూ పడెయ్యమని చెప్పేడు అప్పుడు సూర్యం మేస్టరుకీ వెంకప్పకీ యీ కింది సంభాషణ జరిగింది.

సూర్యం: వెంకప్పా! నీకెందుకురా హెడ్మాస్టరు గొడవా? వాడింట్లో బంట్రోతు తైనాతున్నాడు. వాడు స్కూలు ప్యూనైనా యిక్కడి కోమారైనా రాడు. స్కూలు గంటకూడా నువ్వే, యే పిల్లాడో కొడుతున్నారు.

వెంకప్ప: వొరే! నీకు తెలుసున్నదా. నేనీవూరివాణ్ణి. యేదో ట్రైనింగైన వెంటనే యిక్కడే నవుకరీ అయింది. నేనందరిదగ్గిరా వొదిగివుండాలి లేకపోతే యేమూలకి విసిరేస్తారో అని భయం. ఆ జీతపు రాళ్ళకి తోడు భూమిన్నొచ్చిన గింజల్తో యెలాగో కాలక్షేపం జరుగుతోంది. మరో ప్రమాదం యేమిటంటే యేటేటా సంతానం పెరిగిపోతోందిరా.

సూ: అంచేతే నిన్ను గుంటలందరూ 'సూతులో కప్పా, వెంకప్పా!' అంటారు. అయినా నీకేంరా. ఇల్లుంది, భూముంది. స్వంతవూరూ. దసరా మామూళ్లన్నీ నువ్వే కొట్టేస్తున్నావు. ఇంకా వాళ్లూ వీళ్లూ యిచ్చిన గింజా గట్రా నీకే ముట్టుతున్నాది.

వెం: వొరే అలాగంటే మాత్రం వొప్పను. నువ్వూ, ఆనందం, హెడ్మాస్టరూ యేంజేస్తున్నారూ? నువ్వు సంతకం పెట్టేసి తిన్నగా బజారువీధి కెళ్లి షావుకార్ల యింకంటాక్సు లెక్కలు రాసుకుంటావు. ఆనందంగాడొస్తాడు వొకగంట అటూ యిటూ తిరిగి వాడి క్లాసు నాకొప్పజెప్పేసి వాడి యిన్సూరెన్సు బిజినెస్ మీద వాడు చపాయిం చేస్తాడు. హెడ్మాస్టరొచ్చి ధాంధూమ్మంటూ అరిచి స్కూలంతా నాకొప్పజెప్పి సైకిలుమీద పట్నంపోయి డాక్యుమెంటులు రాసుకుంటాడు మీరు ముగ్గురూ కనీసం నెలకో యాభైరూపాయిలు కళ్లజూస్తారు అలాంటప్పుడు నా దసరా మామూళ్ళూ, గింజా వొకలెక్కా? యెవళ్లొచ్చినా సప్లయిలు నాకే తగిలిస్తారు. వూళ్ళోవాళ్ళందరూ 'పిల్లలకి వొపూటే స్కూలేమిటి అపూటైనా చదువు చెప్పడం లేదు. ఆటలూ, పాటలూ, పొలంపాటుతప్ప మరేమీ లేదు యీ మేస్టర్లకి జీతాలివ్వడం వృత్తదండగ' అని నన్నే దుయ్యబట్టుకుంటారు.

సూ: చాల్లేరా! యేదో డివిజనాఫ్ లేబరు లేకపోతే మనబతు కెలాగరా.

అప్పుడు ఆనందరావూ, హెడ్మాస్టరు నారాయణస్వామీ వొచ్చేరు. హెడ్మాస్టరు 'వెంకప్పా! ప్రెయరూ అన్నీ అయేయా? గడ్డికెవళ్లనేనా పంపేవా? ఆ గోపాలంగాడిని పంపించి వాళ్లతోటోవి అరుకొబ్బరికాయ లింటికిచ్చిమను ఒరే ఆనందూ! రెండో షిఫ్టుకి నువ్వుండాలిసుమా. సూర్యం కూడా వుంటాడు. వెంకప్పా! సర్ ప్రైజు కానివొస్తే గప్పుని సైకిలిచ్చి వెంకన్నని పంపించు' అని చెప్పేడు వెంకప్ప 'సరేలే. యేదో చూస్తాను. నువ్వొచ్చేటప్పుడు వొక గ్లాక్సో డబ్బాతేరా' అన్నాడు 'డబ్బురా' అని నారాయణస్వామి అంటే, 'యేదో చూడ్రా' అని వెంకప్పన్నాడు. సరేనని హెడ్మాస్టరన్ని క్లాసుల్లోకీ వోమారు వెళ్లి,

రవి వెజిటబుల్ హేరా ... శిరోజములను పెంపొందించి, తుమ్మెద నలుపుగనుంచి, కేశ సౌందర్యము నకు తోడ్పడును

రవి గ్లిసరిన్ సోపు, అన్ని కాలములలో వాడ దగినది. శరీరమును మృదువుగను కాంతిగను ఉంచును.

సోల్ ఏజెంట్లు: దిన్యూ స్టార్ & కో.,

తండియార్పేట, 10, వైద్యనాద మొదలి వీధి, మద్రాసు-21.

★ వెంకప్ప మేష్టారు ★

వల్లబల్లలమీద హాజరురాయించి సైకిలుమీద పట్నం వెళ్లేను అతడు వెళ్లిన అరగంటకి ఆనందరావూ వెళ్లేడు.

వెంకప్పా, సూర్యమూ కూచుని బాతాకానీ చేస్తున్నారు. కొంతసేపయింతరవాత వొకాయన చుట్ట కాల్చుకుంటూ దూరాన్ని రావడంచూసి వెంకప్ప 'వొస్తున్నాడ్రా బాబూ. చేతిలో కాయితాలకట్టకూడా వుంది. ఇక పన్నెండుగంటలవరకూ తిండికేనా వెళ్లనివ్వడు' అన్నాడు. సూర్యం 'ఎవడ్రా? ఏమిటిజేస్తాడూ' అన్నాడు. వెంకప్ప 'యెవడేమిటి, భీమంధోర. ఆ కాయితం, యీకాయితం అని జిడ్డులాగ పట్టుకుని రాయిస్తాడు' అన్నాడు. యేమైనా యిస్తాడా అని సూర్యమడిగితే 'వాడిబొంద యిస్తాడు. కాళ్లరిగిపోయేటట్టు తిరిగితే యేడాదికో నాలుగుమణుగులు చింతపండిస్తాడు' అని వెంకప్ప చెప్పేడు. 'అయితే వాడిదగ్గిర నీకెందుకో భయం' అని సూర్యమడిగేడు. వెంకప్ప వాడు మన ప్రెసిడెంటుకి మదుపు పెట్టి యలక్షనులో నెగ్గేటట్టు చేసేడు. వాడేంచెప్పినా బోర్డులో సాగుతుందన్నాడు. 'సరే వాడూ నువ్వూ యేదో యేడవండి. నేను కొంతసేపు పేకల్ని కాసి వెళ్తాను రేపు శనివారం కమర్షియల్ టాక్సాఫీసరు వొస్తాడు. రేపు సాయంకాలానికి రామ్మూర్తిసెట్టినీ, రమణయ్యనీ, అప్పారావునీ వాళ్ల యెకౌంట్లతో హాజరవమని నోటీసిచ్చేడు అవన్నీ రేపు సాయంకాలంవరకూ కూచుని సర్ది రాయాలి' అని చెప్పి వెళ్లేడు. భీమంధోర వొచ్చి వెంకప్ప చేత యేవో కాయితాలు రాయించుకుని పదికి వెళ్లేడు.

మరో అయిదునిమిషాలకి గవిరేసు పరుగెత్తివొచ్చి 'సురూ! సైకిలుమీద యెవరో టోపీ యెట్టుకుని వొస్తున్నార'న్నాడు. సరేనని వెంకప్ప తన టేబిల్లోవున్న నల్లకోటు తొడుక్కుని పాగా పెట్టుకుని పిల్లల్ని 'సైలెన్స'ని పెద్దకేకవేసి వరండాలో నిలబడ్డాడు. అప్పటికి జూనియరు యిన్స్పెక్టరుగారొచ్చేరు ఆయన్నాహ్వానించి కూచోబెట్టి గంభీరంగా 'విజిటింగు బుక్కు తేవాలా సార్? క్లాసులేవైనా చూస్తారా' అని వెంకప్పడిగేడు.

జూనియరు: యేమీ వొద్దయ్యా హాజరు చాలా తక్కువ వుందేమిటి? ఫస్టు షిఫ్టు యెంతమందీ?

వెంకప్ప: నూటా యాభై పెద్దక్లాసుల వాళ్లు ఫీల్డువర్కుకి వెళ్లేరు

జూ. మీ హెడ్మాస్టరూ, మిగిలిన యిద్దరు టీచర్లూ యేరీ?

వెం: డి ఈ ఓ. గారి దగ్గిర్నుంచి యేదో వొచ్చింది, వెంటనే రమ్మని సినియరుగారు కబురుచేస్తే హెడ్మాస్టరుగారు పట్నంవెళ్లేరు. సూర్యారావుగారు యింతవరకూ అయిదోక్లాసు లెక్కలు టీచింగు చేసి ఫీల్డువర్కు సూపర్వైజనుకి వెళ్లేరు ఆనందరావుగారింట్లో యేదో తొందర పనుందని యిప్పుడే వెళ్లేరు

జూ సరే. టైమెంతైంది?

వెం: పదిన్నర. లాంగు బెల్లు టైమయింది.

జూ: నేను సైకిలుమీద లచ్చిరాజుపాలెం వెళ్ళాలి. యెండ తీవ్రంగావుంది.

వెం: శలవైతే మీల్సు యేరేంజి చేయిస్తాను తమరు యిక్కణ్నించి మధ్యాహ్నం మూడుగంటలకి కాఫీ తీసుకుని వెళితే మంచిది.

జూ: మీ కెందుకండీ శ్రమా.

వెం: శ్రమేమిటి? తమవంటివారికి మాత్రం సదుపాయం చెయ్యకపోతే మే మెందుకండీ యిక్కడా?

వొక పిల్లవాడిచేత నాలుగు నీళ్ల కొబ్బరికాయలు వెంటనే తెప్పించియిస్తే జూనియరుగారు రెండుకాయల నీళ్లు తాగి మిగిలిన రెండూ సంచిలో వేసేరు మరి అరగంటకి భోజనంకూడా తెప్పించితే భోంచేసి, విశ్రమించి, మూడుగంటలకి కాఫీ టిఫినూ అయిం తరవాత విజిటు బుక్కులో స్కూలువర్కు సక్రమంగా జరుగుతున్నటు వ్రాసి జూనియరుగారు వెళ్ళేరు సాయంకాలం నాలుగున్నరకి స్కూలు మూసి వెంకప్ప యింటికెళ్లేడు

మర్నాడు స్కూల్లో హెడ్మాస్టరు వెంకప్పతో 'వొరే వొచ్చేనెల్లో ప్లేఫెస్టివలూ, మరుచటినెల్లో స్కూలు యాన్యువలిన్స్పెక్షను సీనియరుగారు చెప్పేరు పిల్లల్ని యెలాగ తయారుచేస్తావో నీదే పూచీ' అని వెంకప్ప 'సరే నిన్న జూనియరొస్తే ఆయన్ని పంపించేసరికి నా తలప్రాణం తోక్కొచ్చింది.' అన్నాడు. హెడ్మాస్టరు 'విజిటు బుక్కులో బాగా రాసేడే ఏంజేసేవురా?' అంటే 'నాలుగు కొబ్బరికాయ లభిషేకం, అన్నభోగం, కాఫీ, టిఫినూ కైంకర్యంతో పంపించేను. కాని యెంతకాలం యిలా నడుస్తుందీ?' అని వెంకప్పన్నాడు. 'నడిచినంత కాలంరా నేం జెప్పనట్టూ చేద్దూ.



మరేం భయంలేదు' అని హెడ్మాష్టరు చెప్పేడు.

ప్లే ఫెస్టివలుకి పిల్లల్ని తయారు చెయ్యడానికి పట్నంలోని హైస్కూలు డ్రిల్లు మేష్టర్ని ప్రతీ శని, ఆదివారాలు తీసుకొచ్చి అతనికి కావలసిన సదుపాయాలన్నీ చేసి, నాలుగు టీములు మగపిల్లల్నీ, రెండు టీము లాడపిల్లల్నీ తయారు చేయించేడు వెంకప్ప. యాన్యువల్ ఇనస్పెక్షనుకి అందరు టీచర్లూ కలిసి స్కూలు గోడలన్నీ నీతి వాక్యాలతోనూ, భూగోళ పటాలతోనూ, డ్రాయింగులతోను అలంకరించేరు. పిల్లల చేత నత్తగుల్లలూ, గవ్వ రాళ్ళూ, చేప యెముకలూ, బంగారపిచ్చిక గూళ్లూ వగైరాలు తెప్పించి వొక చిన్న మ్యూజియం తయారు చేయించేరు. కాంపౌండులో జాగ్రఫీ మోడల్సు (కొండలూ, నదులూ etc) వేయించేరు సీనియరుగారు శేషాస్త్రరనగా వొక చిన్న గదిలో ఆయనకి కావలసిన సప్లైలన్నీ జాగ్రత చేసేరు.

మర్నాడు వుదయం ఆరు గంటలకి సీనియరుగారూ, ప్యూను వెంకటస్వామీ వో జట్కామీద దిగేరు. వెంకప్ప వాళ్లని సాహ్వానించేడు. జట్కా అద్దె యిచ్చి, ప్యూనుకి టిఫిను ఖర్చు రూపాయిచ్చి పంపించేడు. సీనియరుగారికి అభ్యంగనస్నానానికి వొక సెంటెడు హేరాయిలు యిచ్చి అన్నీ తయారుచేయించేడు. వారి స్నానం వగైరా అన్నీ అయేసరికి హెడ్మాష్టరు టిఫిన్లూ, కాఫీ, పట్టించుకుని వొచ్చేడు అవన్నీ సేవించి, సూటు వేసుకుని ఆఫీసరుగారు రెడీ అయేసరికి ప్యూనుకూడా డవాలీ, పాగాతో హాజరయేడు. స్కూలు బెల్లు కొట్టగానే మొదటి షిఫ్టు పిల్లలందరూ జండా కెదురుగా క్లాసులవారీగా నిలబడి ప్రార్థనా, జనగణమనా అయిం తరవాత క్లాసుల్లోకి వెళ్ళేరు

అతరవాత యినస్పెక్టరుగారు తన కిచ్చిన రూములో కూచుని సిగరెట్టు కాలుస్తూ 'వెంకటసామీ! హెడ్మాష్టరుగార్నడిగి మన కరస్పాండెన్సంతా వో కవరులో పెట్టించి తీసుకునిరా. ఇనస్పెక్షనారంభించుతాను' అని కేకేసేరు. ఆ సంగతి వెంకటస్వామి హెడ్మాష్టరుతో చెబితే ఆయన తక్కిన మేష్టర్లందర్నీ పిలిపించి చెప్పేడు. అందులో ఆనందరావు కొత్తగా వొచ్చేడు. అతడు, 'నాన్సెన్సు! అదేమిట్రా నే వొప్పను' అన్నాడు. వెంకప్ప 'నాన్సెన్సూ లేదు, గీన్సెన్సూ లేదు దేముడంతటివాడికి ముడుపులు చెల్లించకపోతే మనపాప పరిహారం కాదు సరికదా, మీదుమిక్కిలి. ఆపదలు తెచ్చిపెడతారు అలాటప్పుడు మానవమాత్రులూరుకుంటారట్రా. నలుగురితో నారాయణ' అని వొప్పించేడు.

ఒక అఫీషియల్ కవరులో అవన్నీ పెట్టించి, ఆఫీసరుగారి కోటు జేబులో జాగ్రతపెట్టి ఆ సంగతి వెంకటసామి చెప్పగానే యినస్పెక్షనారంభమైంది. ఇనస్పెక్షను రెండు రోజులైంది. తొలినాడు సీనియరుగారికి హెడ్మాష్టరుగారింట్లో ఇష్ట పదార్థాలతో భోజనం, కావలసిన టిఫినులూ, కాఫీ, యేర్పాటు జరిగింది. మర్నాడు జూనియరుగారుకూడా వొచ్చేరు. వారిద్దరికీ ఆరోజున పైవిధంగానే వెంకప్ప యింట్లో విందు జరిగింది. ఇనస్పెక్షను స్ట్రిక్టుగా జరిగింది. ఎక్స్ట్రా కరిక్యులరు యాక్టివిటీసు చూసేరు. బేసిక్కు క్రాఫ్టులు వ్యవసాయమూ, నూలు వడకటాను. కొను వర్కు జూనియరుగారు చూసేరు. టీచింగంతా క్రాఫ్టుమీదే బేసైవుంది. నాలుగో క్లాసులో దేశచరిత్ర వెంకప్ప మేష్టారు చెపుతున్నారు. జూనియరుగారొచ్చి యినస్పెక్షను చేస్తూ విక్రమాదిత్యు డెవర్ని ఓడించేడని అడిగేరు. కొందరు పిల్లలు మహమ్మదు గోరీ అనీ, కొందరు డూప్లే అనీ చెప్పేరు. 'సరిగా చెప్పండి' అని వెంకప్పన్నాడు. అప్పుడో ఆడపిల్ల లేచి భేతాళుణ్ణి వోడించేడని చెప్పింది. సరైన జవాబు యెవరూ చెప్పలేదు. 'మన జాతీయగీతం యెవ్వరు రాసేరని అడిగేరు. వెంకప్ప మేష్టారని పిల్లలు జవాబిచ్చేరు ఈవిధంగా యినస్పెక్షను జరిగింది. ఇద్ద రాఫీసర్లూ వెళ్లేటప్పుడు పేరెంట్సు పొలాలనించి కూరగాయలూ, తోటల్నించి రెండు డజన్ల కొబ్బరికాయలూ, యితరత్రా రెండు చెంబులు మంచి నెయ్యీ, రెండు మూటలు సన్న బియ్యమూ, వారి జట్కాలలో వేయించి, యిద్దరు ప్యూన్లకీ చెరో రూపాయీ, యినస్పెక్షను మామూలిచ్చి వాళ్లని సాగనంపేరు.

ఇనస్పెక్షను రిపోర్టులో అంతా బాగున్నట్టు రాసేరు కాని హిస్టరీ, జాగ్రఫీ, సివిక్సూ యింకా బాగా వుండాలన్నారు. ఆ సబ్జక్టులు వెంకప్పవి. అది చూసి,

వెంకప్ప : వొరే మీరందరూ స్కూలుకి మొహం మావెట్టేసి వెళ్తారు. గోతి దగ్గర నక్కలాగ యీ గుంట వెధవల్తో రోజల్లా నేను చస్తున్నాను. వొచ్చి పోయే వాళ్ళతో మోగురించి తెల్లవారితే లక్షబద్ధాలాడ్డం, వాళ్ళ సప్లైలు చూడ్డం, పేరెంట్సు తిట్టే తిట్లుతినడం, తుదకి బ్లాకుమార్కు నావొంతూ, పువ్వుల రంగళ్ళలాగ తిరుగుతారు మంచి రిమార్కు మీ వొంతూనా? హెడ్మాష్టరున్నావు నువ్వ చెప్పలేక పోయేవూ?

నపుంసక తైలం

అంగనరములు బలహీనత చెంది చిన్నదై తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమును అనుభవించుటకు 48ఏండ్లు ప్రఖ్యాతి చెందిన గ్యారంటీ మందు. 1 సీసా రూ 10/-లు. వి. పి. రూ 1-4-0

కావలసినవారు రు. 1/4 ముందుగా పంపేది.

డా॥ రత్నం సన్సు మెడికల్ హాల్,
మలకపేటబిల్డింగ్స్, హైద్రాబాదు-(దక్షిణ)

నాగసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది. మేహ మ్మునిక్కాక, నిస్సత్తువ, శుక్ల నష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 15 అ.

పి. సి. ఏ. & కంపెని. "ఆయుర్వేదసమాజం"
పెరిదేపి- నెల్లూరు జిల్లా.

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, కాటలాగు ఉచితం. జి వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం. (తూర్పుగోదావరి)

సకల దంత వ్యాధులకు

కోతిమార్కు నల్ల పండ్లపొడి

ప్రతిచోట దొరకును

నోగి అండ్ కో
87 చైనాబజార్ రోడ్, మద్రాసు-1

బెజవాడ సక్కలు (ఇడ్ర) ప్రమోటింగు కార్పరేషన్, పోస్టుబాక్సు నెం. 50
గాంధీనగరం

గ్రద్దల జంట

—ఫొటో: క. నాగలింగేశ్వరరావు

★

హెడ్మాస్టరు. యేమిట్రా మహా మాట్లాడుతున్నావూ? గాదికింద పందికొక్కులాగ తింటున్నావు. నిజానికి మేం ముగ్గురం స్కూల్లో వొగంటవుంటే నువ్వు మూడు రోజుల్లో చేసినంత పని చేసుకుపోతాం. బ్లాకుమార్కొచ్చిందంటే నాదా తప్పూ? నీ కంత కష్టమైతే శెలవు పెట్టూ రిక మండు చేస్తాను.

వెం: ఇదా నువ్వుచేసే వుపకారం?

హె. నువ్వనేస్తే సరా ఎన్ని మాట్లు నీకు ట్రాన్సుఫరు కాకుండా చేసేనో నీకేం తెల్సు. సీనియరుకి నీమీద మంచి వొపీని యనులేదు. అప్పటికీ నేను సర్దిచెబుతూ వుంటే నిన్నింకా యిక్కడుంచేరు.

వెం: మహోపకారం చేస్తున్నావు. శెలవు పెడతాను. స్కూలెలా నడుస్తుందో నువ్వేచూస్తావు.

హె: పెట్టవోయ్. కోడీ కుంపటీ దాచేస్తే వూళ్లో తెల్లవారదన్న ముసలమ్మ లాగ చెబుతున్నావు కబుర్లూ. శెలవర్జీ పెట్టూ.

వెం: పెడతానా, పెట్టిమాస్తానా నాకూ వొంట్లో బాగులేదూ.

★

అని విసురుగా వెంకప్పవెళ్లి వూళ్లో యలయ్యం డాక్టరు దగ్గిర మూడు నెల్లు మెడికలు లీవుకి సర్టిఫికటుతో సహా అర్జీ పెట్టేడు, పదిహేను రోజులైంది. శెలవార్డరు రాలేదు. బోర్డాఫీసు కెళ్లి కనుక్కుంటే కన్నదస్సు క్లార్కు పదిరోజులు కాజువల్ లీవు పెట్టేడన్నారు. అప్పుడు వెళ్తే సర్వీసు బుక్కు రావాలన్నారు. మరి పదిరోజులు తరవాత వెళ్లి అడిగితే బోర్డాఫీసాడిట్టు జరుగుతున్నదనిన్నీ, మరి యిరవైరోజులవరకూ ఏపనీ చెయ్యడానికి తీరుబాటులేదనిన్నీ చెప్పేరు. అలాగే వెళ్లేడు. క్లార్కు వొమూలని సర్వీసు రిజిష్టర్ల కట్ట వొకటి తలకింద పెట్టుకుని నిద్రపోతున్నాడు. అతడు లేచినతరవాత 'మీ దరిసెనానికే వొచ్చేనని' అతి వినయంగా చెప్పేడు వెంకప్ప. క్లార్కు అతి కోపంగా 'వుద్ధరించేవు చాలా సంతోషించేం. చూస్తాం వెళ్లు. నీ ఫైలు డి. బి. యీ, ఓ. గారి దగ్గిరుంది. అక్కణ్ణించి రానీ. ఆర్డర్లు పంపుతాం. అయినా పిడికుచ్చులాగున్నావు నీకా మెడికల్ లీవూ? వెళ్ళు' అని కసిరి వెళ్లగొట్టేడు. దేముడా అని తిరిగివొచ్చి మర్నాడు భీమంధొరతో జరిగిన సంగతంతా చెప్పుకున్నాడు. శెలవు పెట్టి సుమారు రెండు మాసాలైంది. ఆర్డరు రాందీ జీతాలు ముట్టవు. నానా యిబ్బందీ పడుతున్నాడు. హెడ్మాష్ట రెన్నిసార్లు రాసినా ఫికర్లేదు. ప్రెసిడెంటుగారు వూళ్లో లేరని తెలిసి, పదిరోజులైంతరవాత భీమంధొరా, వెంకప్పా, ప్రెసిడెంటుగారి దర్శనం చేసేరు. సంగతంతా విని ఆ మర్నాడు పన్నెండు గంటలకి ఆఫీసుకి రమ్మన్నారు. అలాగే మర్నాడు డఫేదారుని మంచిచేసుకుని ప్రెసిడెంటుగారి



ఊరిమడుగు

—ఫొటో: లంక సూర్యనారాయణ

రొగుటపడ్డాడు. కన్నరడ్డు క్లార్కుని పిలిపించితే వో కొత్తాయన వొచ్చేడు 'యేమయ్యా! వెంకప్ప అనే టీచరు చింతలూరు యెలిమెంటరీ స్కూలునించి రెండు నెల్లకిందట శలవు పెట్టేడట ఆ ఫైలూ, సర్వీసు రిజిస్టరూ తెండీ' అని ప్రెసిడెంటుగారు పంపించేరు మరి పావుగంటకి అవన్నీ పట్టుకుని క్లార్కు హాజరయేడు. ఫైలుచూస్తే ఆర్డర్సు ఫరెప్రూవలని వొక డ్రాఫ్టుంది. అందులో వెంకప్ప శలవుమాట లేదు సరికదా మరో టీచర్ని అతని స్థానే పెర్మనెంటుగా వేసేరు ఆ ఆర్డరెవరు డ్రాఫ్టుచేసేరని అడిగితే డి బి యీ వో గారని క్లార్కు చెప్పేడు. సర్వీసు రిజిస్టరు చూస్తే ఆఖరు యెంట్రీ 'యెప్లయిడు ఫర్సిక్లీవు సిన్సు డిసీజ్డని' వుంది. 'ఇదేమిటయ్యా యీ రిమార్కు? మనిషి బతికుంటే డిసీజ్డంటావేమిటి? అని ప్రెసిడెంటుగారన్నారు 'చిత్తం. యీ సీటు నేను వారంరోజులై చూస్తున్నానండీ ఆ యెంట్రీ నా ప్రిడిసిసరుగారు రాసేరండీ. నేనడిగితే 'జబ్బుతో వున్నాడు కదయ్యా' 'డిసీజంటే రోగం. అంచేతలాగ రాసేనన్నారు' అని క్లార్కు జవాబిచ్చేడు 'యేడిసినట్టేవుంది నీ చదువూ, వాడి చదువూనూ డిసీజ్డంటే చచ్చేడన్నమాట. నువ్వన్నది *Disease*, అంటే జబ్బు, యిది *Decease* అంటే చావు. మీరు యీ రిమార్కు రాస్తే డి. బి యీ వోగారేం జేస్తారూ? ఆయెంట్రీ కొట్టేసి, మూడు నెల్లు మెడికల్లీవు గ్రాంటు చేసి ఆర్డరుమీద డి బి యీ. వో గారి సంతకం పెట్టించి, వెంటనే డిస్పాచి చేయించండి' అని క్లార్కుని ప్రెసిడెంటుగారు పంపించేరు. వారివద్ద శలవు తీసుకుని వెంకప్ప యింటికొచ్చేడు. శలవార్డర్లు వొచ్చిసరికి శలవంతమై పోవొచ్చింది హెడ్మాస్టరుచేత బిల్లు చేయించి, అవి భీమంధోర చేతికిచ్చి ప్యాసు చేయించమనీ, శలవాఖర్ని మళ్లా ఆ వూరిలోనే వేయించమనీ వెంకప్ప చెప్పుకున్నాడు అతడలాగే చేసి, చెక్కు తెచ్చి వెంకప్పకిచ్చి, మళ్లా ఆ వూళ్లోనే వేసినట్టు ఆర్డరు ఆఫీసుకాపీ సంతకమైందనీ, టైపు చేయించి పంపుతారనీ చెప్పేడు.

శలవైపోయింది ఆర్డరింతకీ రాదు. వెంకప్ప నాలుగైదుసార్లు బోర్డాఫీసుకి వెళ్లేడు. క్లార్కుని అడిగితే యిదుగో పంపుతామని చెప్పేవాడు ఈ క్లార్కు మరొకడు చాలా యెక్స్పీరియన్సు గలవాడు. వెంకప్ప మరోనాడు సూపరెంటుగార్ని అడిగితే ఆయన వొక్క కసురుకసిరి, 'నీకు స్కూలూ, పనీ లేదూ? యెప్పుడూ బోర్డాఫీసులోనే దేవులాడుతున్నావు' అన్నాడు 'చిత్తం నేనిప్పుడు త్రిశంకు స్వర్గంలో వున్నానండి నాశలవైపోయింది. యెక్కడ జాయినయేదీ తెలీక ఆర్డర్లకోసం యిలాగ తిరుగుతున్నానండి' అని వెంకప్ప చెప్పేడు. 'వెళ్ళూ ఆర్డర్లు పుడితే రాకేం జేస్తాయ్. ఈసారి కానీ నువ్వు మళ్ళా

★ వెంకప్ప మేష్టారు ★

ఇక్కడ కనుపించేవంటే నీకు సస్పెన్షను తప్పదు. వెళ్లు' అని సూపరెంటు చెప్పేడు.

వెంకప్పయింటికొచ్చి హెడ్మాస్టరుతో జరిగిన సంగతంతా చెప్పి 'నారాయణస్వామి! నీకూ సూపరెంటుకీ స్నేహంకదరా. నువ్వతనితో చెప్పరా బాబూ' అని బతిమాలుకున్నాడు. హెడ్మాస్టరు 'వోరే! సూపరెంటేంజేస్తాడు, ప్రెసిడెంటేంజేస్తాడూ? ఇప్పుడాఫీస్లోవున్న క్లార్కు పాతపిల్లి. వాడి నోకంట జూస్తేనా నీ ఆర్డరు నీచేతికొస్తుంది. రేపు వుదయం నువ్వెళ్లి అతగాడిని యింటిదగ్గిర చూడు. ఆ లౌక్యం నీతో చెప్పాలా' అని సలహా యిచ్చేడు. మర్నాడు వో సంచీలో కూరగాయలూ, వో సీసాలో మంచినెయ్యీ పట్టుకుని ఆ గుమాస్తా యిల్లు వెతుక్కుంటూ వుదయం యెనిమిదిగంటలకి వెంకప్ప అక్కడ హాజరయేడు. కొంతసేపటికి ఆయన బజారునుంచి వో సంచీతో సామాను పట్టుకుని వొచ్చేడు. వెంకప్ప వేపు చురచురా చూసి, యింట్లో ఆ సంచీ పడేసి, బయటకొచ్చి 'యేమిటయ్యా! యింటిదగ్గిర కూడా దాపరించేవు కని చక్కలాగా? నాకు మరేపనీ లేదనుకున్నావా? వెళ్లు' అని గట్టిగా అరిచేడు. వెంకప్ప 'అలా శలవియ్యకండీ ప్రెసిడెంటుగారు నా ఆర్డరు ఆఫీసు కాపీమీద యిరవైరోజులకిందటే సంతకం చేసేరట' అంటూవుంటే మరి మాటాడనియ్యకుండా అందుకుని, 'ప్రెసిడెంటు సొమ్మేంబోయింది. యిష్టమొచ్చినట్టూ ఆర్డర్లు వేస్తాడు. నీ కాన్ఫిడెన్షల్సు చూసి సీనియర్ డిప్యూటీని కన్సల్టు చేసేడా? అవి డిప్యూటీకి పంపాలని సూపరెంటు చెప్పేడు. నీ కాయితాలు సూపరెంటు టేబిలుమీదున్నాయి. అవి వెళ్ళాలి, తిరిగి రావాలి. అప్పుడవసరమైతే రివైజ్డు ఆర్డర్లు పుట్టాలి. పైపయి, ఫెయిరు కాపీలు సంతకాలైతే నే కాని డిస్పాచికి వెళ్లవు. అక్కడెన్నాళ్లుంచుతారో నీ అదృష్టం' అని క్లార్కన్నాడు. వెంకప్ప తన సంచీలోంచి కూరగాయలూ, నేతి సీసా తీసి ఆయన యెదట పెట్టి, వో కవరు చేతిలో పెట్టేడు. ఆ కవరు లోపలి కంటెంట్సు చూసుకుని నెయ్యివాసన చూసి, అతి సింపతిటిక్కుగా 'అది కాదండీ నేననేదీ. డ్యూకోర్సులో మీ కార్డర్లు వొస్తాయికదా, మీ రిన్నిసార్లు తిరగడం యెందుకంటా. కనీసం పదిసార్లైనా వొచ్చేరా, ట్రిప్పుకి రెండు రూపాయిలైనా అవుతాయా, ఏం సద్వినియోగం అయినట్టూ? మనం పిల్లలవాళ్లం. యిలాగ డబ్బు దండుగజేస్తే యెలాగ? సరే. మీ శలవు యే తేదీతో అయిపోయిందీ?' అని క్లార్కడిగేడు. పదిహేనురోజులైందంటే 'సరే నే నవన్నీ చూసుకుంటాను. మీ బసెక్కడా ఆర్డర్లు పైపు చేయించి తెచ్చి మీ చేతికి సాయంకాలం ఆరుగంటల కిచ్చేస్తాను' అని క్లార్కు చెప్పేడు. వెంకప్ప 'మీ కెందుకా శ్రమా ఎన్ని గంటలకి రమ్మని శలవైతే అన్ని గంటలకి ఆఫీసుకొస్తాను' అన్నాడు. 'ఆ పనిమాత్రం వొద్దు. సెక్రటరీ, సూపరెంటూ మంచివాళ్లు కారు. నే తెచ్చియిస్తాను' అని క్లార్కు చెప్పేడు. శలవైపోయిన దగ్గిర్నుంచీ కాళీగావున్న రోజుల మాట వెంకప్పడిగేడు. అన్నీ చూసుకుంటానని క్లార్కు చెప్పి, వెంకప్ప యెడ్రసు నోటుచేసుకున్నాడు.

ఆ సాయంకాలం వెంకప్ప బసకే ఆర్డర్లు తెచ్చి క్లార్కుగారిచ్చేరు. అందులో ఆర్డర్సు టుటేకెఫెక్టు ఫ్రంది డేటాఫెక్స్పైరీ ఆఫ్ లీవు' అని కూడా వేయించేరు. మర్నాడవి హెడ్మాస్టరుచేతికిస్తే అతడు 'చూసేవా! యెంత నాసుబాపైనా నాగస్వరం వూదితే కట్టడిపోతుందిరా' అన్నాడు. ఎంత పీకలమీద కొచ్చినా తన సర్వీసులో మళ్ళీ వెంకప్ప శలవు పెట్టలేదు.

★

MMM/G/29

గొల్ల భామ పాలు
గడ్డ కట్టించిన తీపిపాలు
ఆరోగ్యవంతమైన పాలు నిచ్చునది.

ఈ పాలనుగురించిన వివరములుగల కరపత్రము, ఇంగ్లీషు, అరవము, తెలుగు లేక మళయాళములలో కోరినవారికి పంపగలము.

నెజిల్సు, పి. ఓ. బాక్సు. 180, మదరాసు-1.

MMM/G/28.